# "సిరత్తా నహీ నహీరే..."



కాశీ వఝుల రమానరసింహ

అది నిండు వేసవి.

అందునా అపరాహ్ణం వేళేమో ఎండ ఫెళ ఫెళ్లాడుతోంది. అయినప్పటికీ ఎడిటర్‌గారి హుకుం మేరకు "ఎండా గిండా జాన్తా నయ్" అనుకుంటూ... స్కూటర్‌ని ర...య్య్...న పోనిస్తూ సెంటర్ పార్టీ ఆఫీసున్న వీధిలోకొచ్చి పడ్డాడు దిట్టకవి.

లెఫ్టిస్టులు, రైటిస్టులు, లెఫ్ట్ ఓరియంటేషన్ వున్నవాళ్ల దగ్గర్నించీ హిందూ మతోద్ధరణకై నడుంకట్టిన వారి వరకూ అన్ని పార్టీల వారికీ తల్లో నాలుక లాంటివాడు దిట్టకవి.

ముక్కు సూటిగా పోయేవారు ఇతగాడిని పెద్ద 'హిపోక్రేట్' అంటే బతకనేర్చినవాళ్లు లౌక్యం తెలిసిన పెద్ద మనిషంటారు. అలాంటి అతగాడి చూపు, అదిగో ఆ 'తల్లి' మీద పడింది.

"ఓర్నాయినోయ్! నన్నొగ్గేసి యెల్లిపోనావురా న్నాయనా...న్నాయనా! నా బంగారు కొండోయ్... నా ఒరాల మూటోయ్... నా యెన్నెల పంటోయ్. నానేం సేతున్రోయ్! నన్నన్నేయం సేస్సినావురో కొడుకో... కొడుకా..." అంటూ గుండెలవిసేలా ఏడుస్తోందా ఆడది. కూలీ నాలీ చేసుకునే ఆడది.

దాంతో స్కూటర్‌కి ఠక్కున బ్రేక్ వేసి, ఓ పెడగా పెట్టి దాన్ని ఆనుకుని "ఏవిటయ్యా! ఏవిటీ అల్లరి? ఎందుకీ బైఠాయింపేంటూ పార్టీ ఆఫీసు ముందు కూర్చున్న జనాలకేసీ, వారి చేతుల్లో వున్న నల్ల జెండాల కేసీ ప్రశ్నార్థకంగా చూసి విషయ సేకరణలోకి దిగాడు దిట్టకవి. మొత్తంమీద తేలిందేవిటంటే—

ఆ తల్లి పేరు రావులమ్మ.

రావులమ్మకి ముప్ఫయ్యేళ్లుంటాయ్. కాలం ఇచ్చిన చేదు అనుభవాలతో మరో పదేళ్లు పైబడ్డట్టు వుంటుంది. గుంటలుపడ్డ కళ్లు, ముందుకు పొడుచు కొచ్చిన దవడలతో జీవితంలోని ఎగుడుదిగుడులన్నీ మొహమ్మీదే తారట్లాడుతున్నట్టుంటాయ్ రావు లమ్మకి.

నీళ్లు లేక బీటలువారిన నేలలా ఎండిపోయిన ఆమె గుండెలు పాలకుల [illegible]లనని పరిహసిస్తున్నట్టుగా

వుంటాయ్. అలాంటి రావులమ్మ... నిన్నటి రోజున ఈ సమయానికి.....

మనిషిలో ఏ నెమ్మది తన్నాన్నైతే లోకం గొప్పగా శ్లాఘిస్తుందో ఆ నెమ్మదితనంతోనే ఆ సందులో ఓ పక్కగా నిల్చొని అరగంట నుంచీ నిరీక్షిస్తోంది. అలా మరో అరగంట నిరీక్షించినా ఫలం దక్కేలా లేదు.

అవును మరి.

ఎడాపెడా వున్న స్కూటర్లు, ఆటోరిక్షాలూ, కార్లని దాటుకుని రిక్షా రెండు ఫర్లాంగుల దూరంలో వున్న జనతా ఆసుపత్రిని చేరాలంటే మాటలా...?

అందుకనే కాబోలు "మరో రూపాయి ఎక్కువిస్తాను. మరో దారి మళ్లించవయ్యా...బాబ్బాబు" అని బతిమాలుకుంటోంది రిక్షావాడ్ని.

అందుకా రిక్షావాలా, "నీకు తెల్దు కామోసు, ఈడన ఈ నోరూ వాయీ లేని బండ్లే అడ్డున్నాయ్. మిగిలిన కాడ్నంతా జనం కిటకిటలాడిపోతుండారు. అయినా మరో కాడ్నించి యెల్లడానికి రోడ్డు రూల్సు ఒప్పద్దేటీ...?" అంటూ ఎదురుప్రశ్నతో తలాయించేస్తున్నాడు.

అదీ సాయింటే.

ఎందుకంటే—

వచ్చేపోయే వాహనాలూ, మనుషుల రాకపోకలతో రెండ్రోజుల్నుంచీ ఆ వీధి వీధంతా ఒహటే రద్దీగా వుంది. ప్రైవేటు వాహనాలతో పాటు చెదురుమదురుగా ప్రభుత్వ వాహనాలూ కనిపిస్తున్నాయ్. అన్నీ దారికడ్డంగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామయిపోయి మహా ఇబ్బడిముబ్బడిగా వుందక్కడ. సెంటర్ పార్టీ కార్యాలయం ఆ వీధిలో వుండడంతో వచ్చింది చిక్కంతా. దానితో పేచీ పెట్టుకోడమంటే మజాకా కాదు మరి. అంచేత అంతా ఒద్దికగా తప్పుకుపోయే వారే. మరీ ఓపికున్నవారయితే ఆ సందు విడిచి మరో దారిన పోతున్నారు. అంతేకాని ఒక్కరు కూడా ఇదేమి టని నిలదీసి అడిగిన పాపాన పోలేదు.

ఎంచేతంటే—

పవిత్ర భారతంలో పనులు లేకపోవడం, ఒహవేళ వున్నా ఆగిపోవడం, లేదా ఆలస్యం అవడంవల్ల కొత్తగా వచ్చిపడే ఇబ్బందులేమీ లేవనుకున్నారేమో... ట్రాఫిక్ పోలీసులు కూడా చూసీ చూడనట్టు వూరుకున్నారే తప్ప జోక్యం చేసుకోలేదు. "ఎంచేతనబ్బా" అని తెలిసీ తెలియక ఎవరన్నా అమాయకంగా ప్రశ్నించినా, "ఏటా యెర్రి ప్రశ్న...? యెర్రి మొకమా! కలగజేసుకోడానికేటన్నా గోటింబిళ్లా ఆటా? సెంటర్ పార్టీ జాతీయ సమావేశాలా మజాకానా...?" అనే కళ్లెరుపే కనిపిస్తోంది.

సముద్రం ఒరుసుకొచ్చి వూరిమీద పడ్డట్టుగా ఏ వీధి చూసినా జనంతో కిటకిటలాడిపోతోంది. వీరి మధ్యగా 'మేవూ వున్నాం సుమా!' అనే బస్సులు... కార్ల సంగతి సరేసరి. వీటన్నిటినీ దాటుకుని రిక్షాలు గమ్యస్థానం చేరాలంటే తొక్కేవాడికీ, కూర్చునేవాడికీ కూడా ప్రాణం కడతేరిపోయేలా వుంది.

అందునా సమావేశం ఆఖరి రోజేమో...



# వెలుగు గుండెపై

ఎత్తిన నల్లరాతి పిడికిలి నుండి
అగ్నులు చిమ్ముతూన్నవి ఎగసి పైకి
స్వాతంత్ర్యం తేజమై
వేగంతో తీవ్రమై
పదును తెస్తోంది క్రియా రూపానికి
* * *
స్వేచ్ఛ నినదిస్తోంది దేశ సీమలు దాటి
మానవత కిస్తో చరిత్రలో విలువల్ని
జాతి వర్ణ భేదంలేని
అంధకార తత్త్వం లేని
సమభావం నవరాగం స్పందిస్తూ అందిస్తూ
* * *
తెలుపు లేదు నలుపు లేదు ఏ భేదం లేదు
వెరపు లేదు వెలుగు తప్ప ఏ వర్ణం లేదు
మానవులంతా సోదరులే
మానవతా రాగం ఒకటే
ఇది మరచిన ఉదయం ఒక విషాద కావ్యం
* * *
త్యాగ పతాకతో దూకే ఒక బెంజ్‌మన్ మొలాయెడ్
సాహసశక్తితో సామాన్యులు అగ్నితోరణాలై
అందరిదీ ఒకే చిర లక్ష్యం
దేశ చరిత్రలో నవ స్వప్నం
నిరసనం ప్రతిఘటనం పోరాటంతో రణితం.
* * *
నిశ్శబ్దం గర్భంలో ప్రేలుతోంది శబ్దం
నిశ్శబ్దం అంచుల్లో మండుతోంది శబ్దం
బీటలువారిన ముఖంతోను
లోయలు ఏర్పడి శరీరాన
చీకటి దిగుతూంది వెలుగు గుండెపై.

—మాదిరాజు రంగారావు

మధ్యాహ్నం 12 గంటలకి బయలుదేరిన వూరేగింపు సాయంకాలం నాలుగయినా అలా కొనసాగుతూనే వుంది.

"ఊరేగింపు ఎప్పటికి పూర్తవుతుందో... ఎప్పుడీ బళ్లన్నీ అడ్డుతీస్తారో..." అనుకుంటూ స్వాతివాన కోసం ఎదురుచూసే ముత్యపుచిప్పల్లా నిరీక్షించసాగారు.

వారిలో రావులమ్మ కూడా ఒకతె.

గుండెలోని అదిరిపాటునీ, కళ్లలోని బెదురుపాటుని ఎంత అణచుకుందామన్నా అలవికావట్లేదు రావులమ్మకి. వడకొట్టడం వల్ల కాబోలు తోటకూర కాడలా వేళ్లాడిపోతున్న కుర్రాడ్ని రిక్షా సీటు మీదే పడుకోబెట్టి తడిగుడ్డ ఒంటికి కప్పి, కొడుకు మొహాన్ని ఎంతో ఆర్తిగా చూస్తూ, కంట తడిపెడుతూ నిలుచుందా తల్లి చేసే దేంలేక. ఎడ పిల్లాడయితే చంకనేసుకుని అన్ని అడ్డుల్నీ దాటుకుని ఎలాగోలా ఆసుపత్రి గుమ్మం ఎక్కివుండేదే, కాని పదేళ్ల కుర్రాడ్నెలా చంకనేసుకుంటుంది? పోనీ రెండు ఫర్లాంగులేగా ఎలాగోలా నడిపిద్దామా అంటే మూసిన కన్ను తెరవకుండా రిక్షాలో పడున్నాడాయే. మామూలు జ్వరమయితే బేఫర్వాగా వుండేదే. కాని ఇది వడదెబ్బ. పస్తాయించడానికి వీల్లేదుమరి.


ఈ గండం గడిచి బిడ్డ బైటపడేనా... అని మథన పడుతూ ఒళ్లు నిమరబోయిన రావులమ్మ చేతులకి మంచు ముద్దలాంటి కొడుకు శరీరం తగిలింది.

"ఇంకెంతసేపు ఇలా నిలబడిపోవాలో..." అని మనసులో సయితం విసుక్కోవడానికి భయపడే రావులమ్మ ఇప్పుడు కంఠ నాళాలు బద్దలయ్యేలా వూరేగింపుని, దాన్తాలూకు పార్టీని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టి పోస్తూనేవుంది.

"ఏటయ్యా ఇదేటి న్యాయం? మీరు మీటింగులెట్టుకోండి. రివ్వాలో మైకు లెట్టుకుని అరుసుకోండి. బెదిరించీ, బామాలీ, అదీ కాకపోతే పదీ పరకా ఇచ్చి, గొర్రెల మందలాంటి నోరూ వాయీ లేని జనాన్ని పోగేసి, స్టేజీలెక్కి లెచ్చర్లు దంచేసుకోండి. మాకేటి పోద్దీ? ఆహా... ఏనాటికయినా మాకాడేం వుందీ అంట. బుక్కెడు గెంజీ... పిడికెడు పానం తప్ప. మరలాటి మావు రోడ్డంట నడాడానిక్కూడా యీల్లేదంటే ఎట్టా? మవ్ యీల్లేదని నోటితో సెప్పాల్నా? బళ్లడ్డమ దేస్తే పోలా? అదిగో అదే పన్జేసీసి నాబొట్టెడ్ని మీ ఎదాన ప ముకున్నారు. గవర్మెంటు ఆసిపత్రేలు గందా. పీజులంటూ పానాలు పిండెట్టెయ్యకుండా కుసింత ఎర్ర నీల్లయినా ఇస్తారు గందా అన్జెప్పి నానీ ఆసిపత్రేలు కాడకి తీసుకొచ్చినా. బుద్ది పొరపాటైనాది బాపూ..." అంటూ భోరుమంది.

"బాబూ తెలకడుగుతున్నా...... ఎందుకొచ్చిన మీటింగులంట? వూళ్లో వాళ్ల పెంటల్సరిపోవట్టుగా, పై వూరోల్ల పెంటల్తో యీదులన్నీ మురికోసన కొట్టడానికి తప్ప పేదోల్ల బతుకుల్లో దీపవెట్టడవేటన్నా వుందా? ఏట్నేదు కానీ, గుక్కెడు గెంజీ, పిడికెడు కారం గుండకే మా బతుకులన్నీ మీ గడపల్లో తెల్లారిపోతుండాయ్. మా ఒంటేలు మీ యిళ్లకాడ జిగేలుమంటూ దీపవై యెలుగుతుండాది. ఒరికి తెల్దు బాబూ మీ రాజకీయాలూ..." అంటూ రుణాయించేస్తోంది. మధ్య

గీత్‌మాల క్యాసెట్ గెలుచుకున్న కార్టూన్



మధ్యలో బిడ్డడ్ని తడిమి చూసుకుంటూ కుమిలి... కుమిలి.. కనలి... కనలి ఏడుస్తోంది.

"ఏటి సేస్తారో సెయ్యండి. నా బొట్టెడ్ని నాకు తెప్పియ్యండి బావుల్లారా" అని సెంటర్ పార్టీ ఆఫీసు ముందు శవంతో సహా బైఠాయించింది. అలా ఎంతసేపు [illegible]ంచో రావులమ్మకే తెలీదు. ఈ వింత మాడ్డానికి [illegible]తండాలుగా జనం వచ్చి మాసినట్టే ఆ తల్లికి తెలీదు. తన దుఃఖంలో తాను మునిగిపోయివుంది. ఆమె జీవితంలో లాగే చుట్టూ చీకట్లు ఝుమ్మంటూ ముసురుకున్నాయ్. అయినా అదేమీ పట్టలేదు రావులమ్మకి.

ఆ తల్లి గర్భశోకాన్ని తన కడుపులో దాచుకున్న చీకటమ్మ సూర్యుడి రాకతో పలాయనం చిత్తగించింది.

చల్లటి ఉదయం వేళ కూడా మాడ్డానికి మధ్యాహ్నపు మార్తాండుడిలా ఎంతో తీక్షణంగా వుందామె.

మొత్తంమీద వూరంటుకు పోయినట్టు హాహాకారాలు పెట్టేస్తూ, చాలా గందరగోళం చేసేస్తోంది. ఆ గందరగోళం వూరంతా ఏకరీతిగా పాకడంతో కొంతమంది మనసున్నవాళ్లు "నీ కష్టం... మా కష్టం కాకుండా పోతుందా...?" అంటూ ఆ అమ్మ పక్కనే బైఠాయించారు నల్ల జెండాలతోసహా. సరిగ్గా అలాంటప్పుడే వచ్చాడు మన దిట్టకవి.

నల్ల జెండాలవల్ల కారుమబ్బులు కబళించినట్టుగా వుంది ఆ ప్రదేశమంతా.

ఇంతలో—

'ప్రజల కోసమా మేవు? కాదు పదవులున్న ప్రభువుల కోసం...' అన్నట్టుగా అక్కడ ఎర్ర టోపీలు ప్రత్యక్షమయ్యాయ్. అంతే మరు క్షణం అక్కడ లాఠీలు స్వైర విహారం చేసాయ్. మరు నిమిషంలో పదరులో క్లాసు చీపు పనుషులతో నిండిన పోలీసు ట్రక్కు నిండు గర్భిణీలా మెల్లగా తన గమ్యం వైపు కదిలిపోయింది.

తెలుపుని నలుపు చెయ్యడం కోసమై పత్రికాఫీసుకి దూసుకుపోయాడు దిట్టకవి.

* * *

తెరచివున్న కిటికీలోంచి దూసుకొచ్చిన ఎండ మొహమ్మీద తారట్లాడడంతో బద్ధకంగా కళ్లు తెరిచిన దిట్టకవి అలవాటు చొప్పన కుడిచేతిని అలవోకగా చాచి పక్కనే టీపాయ్ మీదున్న పేపర్ని అందుకుని ఆత్రంగా తెరిచాడు.




# కన్న బిడ్డలను నిందించరాదు

దిగువ సూచించిన పట్టికలో ఒక కారణమై యుండవచ్చుగదా!

- పలుమార్లు చదివినను, చెప్పినను గ్రహించేశక్తి క్షీణించి మంద కొడి తనముగా యున్నారా!
- శ్రద్ధగా చదివి పరీక్షలు వ్రాయుటకు భీతిలేక బెదురుపుట్టుచున్నదా!
- జ్ఞాపకశక్తి క్షీణించి యున్నారా! చదువు అనగానే గగుర్పాటుతో తప్పించుకొంటున్నారా!
- శరీరకముగా గాని మానసికంతో నీరసించి కృషించి యుంటున్నారా!
- మతిమరుపువలన వస్తువులు పెట్టిన చోటును మరచి నానా అవస్థలకు గురియగుచున్నారా!

మనస్సు విరక్తి చెందినవారికి నిరుత్సాహవంతులకు గుణపరచునది

**S. SUBRAHMANYAN, M.A., B.Sc., M.Ed., Kottur, Thanjavur Dist**
**Doughter Miss. S. JANAKI First Class in B.Sc., Using 'ANAC'**

**ANAC®**

అనాక్' హోమియోపతి మాత్రలు జ్ఞాపకశక్తి పెంపొందించును.

హరితా హోమియో స్టోర్సు
షాప్ నం. 9-8 F. దిల్‌సుఖ్ నగర్, హైదరాబాద్-500 650

శిర్డీ సాయి ఏజెన్సీస్
ఉడతవారి స్ట్రీట్, గాంధి నగర్, విజయవాడ-520 003

సదాశివ మెడికల్ హాల్
హోమియో డీలర్స్, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-1

శ్రీనివాసా హోమియో స్టోర్సు
4/358-B. నాగరాజపేట, కడప-516 001

బాలాజీ మెడికల్ స్టోర్సు
కందుకూరు, ప్రకాశం జిల్లా-523 105

పిల్లలకు రూ. 10/- (10 వయస్సు లోపల)
పెద్దవారికి రూ. 15/-
రిజిష్టర్ ఖర్చు : 1 సీసా రూ. 5.50
రిజిష్టర్ ఖర్చుతోచేర్చి M.O. చేయవలెను.
V.P.P. స్వీకరించబడదు.
నకిలీ చూసి మోసపోవద్దు.

HOMEO CLINIC & RESEARCH CENTRE
5, FIRST STREET,
SEETHA NAGAR,
NUNGAMBAKKAM,
MADRAS-600 034.

ప్రాతినిధ్యము లేని ప్రాంతాలలో స్టాకిస్టులు కావలెను.

"ప్రతిపక్షాల కుట్ర" అన్న హెడ్డింగుని, అందులోని విషయాల్ని (తను వ్రాసినదే అయినప్పటికి) చదివేసరికి మొహం మతాబాలా వెలిగిపోయింది.

ఒకటే అరా తప్ప ఇంచుమించు పత్రికలన్నీ ఈ వార్తని ఇదేవిధంగా ప్రచురించాయ్.

సెంటర్ పార్టీవారు చేస్తున్న విష ప్రచారానికి ప్రతిపక్షాలన్నీ అట్టుడికినట్టు ఉడికిపోతున్నాయి.

ఎలా అయినాసరే దీన్ని ఆగ్నేయాస్త్రంలా వాడుకుని సెంటర్ పార్టీ నాయకుల ప్రతిష్ట దెబ్బతీయాలని కంకణం కట్టుకున్నారు ప్రతిపక్షాలవారు. దానిక్కూడా పత్రికలవారి శరణు కోరక తప్పదు.

సరిగ్గా అలాంటప్పుడే కొత్తగా పత్రిక పెట్టిన ఓ భీమేశంగారు కనిపించారు.


తన పత్రికని విలక్షణమైన పత్రికగా రూపొందించాలనే తాపత్రయం ఎక్కువవడంతో చాలా సుళువుగా ప్రతిపక్షాలవారి గాలానికి చిక్కుకున్నాడు.

ఇలా కొత్తగా పత్రిక పెట్టిన భీమేశంగారికి సెంటర్ దిట్టకవిగారికి రాయబారాలు వెళ్ళాయి.

"అలా తిట్టకండి మహాప్రభో... కావాలంటే ఇంతవరకూ మీరు తిట్టిన ప్రతి తిట్టుకీ ఒక రూపాయి చొప్పున ఖరీదు కట్టి బల్లకిందనుంచి ఇచ్చు కుంటాం" అని రాయబారానికి వచ్చినవాళ్ళు 'రాయ బేరాలు' సాగించారు.

"బల్లకింద నుంచి తీసుకునే అలవాటు లేదు. బల్ల మీదుగా తీసుకునే ఉపాయం నేనే చెపుతాను. అది మీరు భరించక తప్పదు. నన్ను మీ పార్టీ పత్రిక లోకి తీసుకోండి. 'తిట్టే కలం, తిరిగే జర్నలిస్టూ ఊరుకోరని' నవీన సామెత. ఆ ప్రకారం ఇంతవరకూ ఎవరి గొడుగు కింద నిలబడి తిట్టానో ఆ గొడుగు పట్టిన వాళ్ళనే తిడతాను. దెబ్బతో నా తిట్లన్నీ బేలన్సయిపోవడమేకాక మీకు నా తిట్ల బాధ తప్పుతుంది. ఎటొచ్చీ నాకు రెట్టింపు జీతం ఇవ్వాలంతే."

అదీ దిట్టకవిగారి తిట్ల బేరం సారాంశం. అది




సెంటర్ పార్టీవాళ్ళకి నచ్చింది. అయితే ఒక సందేహం పట్టుకుంది.

"బాగానే వుందికాని, మీరు ఇలా వేదిక మార్చితే మీ తిట్లకి క్రెడిబిలిటీ పోతుందేమో. మీ తిట్ల వల్ల మా పార్టీకి ఏమీ ఉపకారం జరగదేమో!?" అని సందేహాస్పదులై 'నస' సంగీతాన్ని ఆలపించారు. దానికి దిట్టకవిగారు పెద్దపెట్టున నవ్వి, 'క్రెడిబిలిటీ పోయేది జర్నలిజానికే కాని నా తిట్లకు కాదు. లెట్ జర్నలిజం గోటూ హెల్" అంటూ తన వృత్తి మీద తిట్లదండకం ఆరంభించాడు.

పార్టీలో 'పెద్ద మనుషుల్ని' తిట్టాల్సిన అవసరం పడింది గదా! దిట్టకవిగారే అందుకు తగిన మనిషని దుర్భిణీవేసి చూస్తే తేలింది. దిట్టకవిగారు సామాన్య మనిషి కాడాయెను. ఎందుకంటూరా? తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టడంలో దిట్టకవిగారు సుప్రసిద్ధులు కాబట్టి.

వర్గ శత్రువుని ఉద్దేశించి బోలెడు తిట్టు కవితలు గుప్పించినా అవి ఎవరికీ తగలక పోవడంతో ఆయన కవితలు రక్తాక్షర గవాక్షాల లోపలే మూలిగాయి.

దిట్టకవిగారి తిట్లముందు సినిమా కవుల బూతులు ఎందుకూ పనికిరావని సలహాదార్లు ఢంకా బజాయించి తేల్చారు. దెబ్బతో దిట్టకవిగారికి తన మన సులో పేరుకున్న తిట్లన్నీ అర్జంటుగా అచ్చయ్యే యోగం పట్టింది. భీమేశంగారి పత్రికలో దిట్టకవిగారు సెంటర్ పార్టీ నాయకుల్ని బాధ్యత లేకుండా తిట్టే తిట్లన్నీ బాక్సులు కట్టి అచ్చొత్తించారు.

సగటు పాఠకులు ఆ తిట్లన్నీ వంటబట్టించుకొం టు ఓ సెంటర్ పార్టీ స్థానిక నాయకులు బెంబేలెత్తిపోయారు.

* * *

చదరంగపు ఎత్తుల్లో మరోపావుగా మారిన రావులమ్మ కళ్ళు మంకెనపువ్వుల్లా ఎర్రగా వున్నాయ్.

గీత్‌మాల క్యాసెట్ గెలుచుకున్న కాలమ్ దాటని కథ

"ఏమ్మా! విశాలాక్షీ! రాత్రి దొంగలుపడ్డారట గదా? ఏమైనా ఎత్తుకెళ్ళారా?" అనే సుందరమ్మ ప్రశ్నకు "లేదండీ పిన్నిగారూ! అలికిడి అవంగానే మీ అల్లుడు గారు లేచి లైటు వేసేటప్పటికి ఎవరో పెరటి గోడ దూకడం కనిపించిదంట" అంటూ చేదని బావిలో వేసింది విశాలాక్షి.

బావి దగ్గర వుండేవాళ్ళు తలోరకంగా వ్యాఖ్యానిస్తూ మొత్తంమీద అందరూ దొంగ ఏమీ ఎత్తుకుపోనందుకు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విశాలాక్షి నీళ్ళ బిందెతో వెళ్ళడం, నీళ్ళకోసం జగదాంబ రావడం ఒకేసారి జరిగింది.

ఆమె వస్తూనే "ఏమర్రా! విన్నారా? విశాలాక్షి ఇంట్లో దొంగలు పడ్డారట గదా! ఆ...దొంగలూ కాదు,

## తేలుకుట్టిన దొంగ

పాడూ కాదు. విశాలాక్షికి, వాడికి స్నేహం వుంది కాబోలు వచ్చి వుంటాడు. మొగుడ్ని చూసి పారిపోయాడు" అంటూ నీళ్ళు చేదసాగింది.

ప్రతి ఒక్కరు ఆమె మాటలు విని ఆశ్చర్య పోయారు. జగదాంబ ప్రవర్తననీ, మాటల్నీ, ప్రతి ఒక్కరు మనస్సులోనే అసహ్యించుకున్నారు. పైకి ఎవ్వరూ ఖండించలేదు ఆమెకి వ్యతిరేకంగా మాట్లాడి, ప్రవర్తించి ఎవ్వరూ నిలబడలేరు కనుక. ఆ గ్రామంలో వాళ్ళు ఆర్థికంగా, రాజకీయంగా కూడా మకుటంలేని మహారాజులు, సహజంగా అతి క్రూరులు.

పల్లె కాబట్టి ఏదో ఒక విషయంలో వారిపై ఆధార పడవలసి వుంటుంది. అందుకే ఎవ్వరూ పైకి ఏమీ అనక పోయినా మనస్సులో అసహ్యించుకుంటారు. ఎవరింట్లో ఏం జరిగినా వక్రభాష్యం చెప్పడంలో ఆమె దిట్ట. అందరూ ఆమె నోటికి భయపడతారు కూడా. అందుకే "ఆ...ఊ..." అనకుండా నీళ్ళు చేదుకోవడంలో నిమగ్నమయ్యారు.

పళ్ళు తోముకుంటూ మేనత్త మాటల్ని విన్న రామిరెడ్డికి మెరుపులాంటి ఆలోచన వచ్చింది. ఆ రోజు రాత్రే జగదాంబ ఇంట్లో కలకలం చెలరేగింది. చుట్టు ప్రక్కలవాళ్ళు వెళ్ళేటప్పటికి ఏమీ లేదంటూ అందర్నీ పంపించేశారు. జగదాంబ రాగానే రాత్రి గొడవ గురించి ఆరా తీశారు. "ఆ... ఏముందీ, ఇంట్లోకి పాము వస్తే దాన్ని కొట్టడంలో గొడవైంది" అంది కోపంగా. "మరి మెడ, చేతులు బోసిగా వున్నాయే" అంది మరో యువతి.

"క్రొత్త ఫ్యాషను చేయించమని నగల షాపుకి పంపించాలే" అంటూ తేలుకుట్టిన దొంగలా విసవిసా వెళ్ళింది జగదాంబ. దొంగతనం జరిగిందంటే "అక్రమ సంబంధం" అంటగట్టే జగదాంబకి బాగానే శాస్తి జరిగిందని ఒకర్నొకరు చూసుకుంటూ గుంభనంగా నవ్వుకున్నారు ఆడవాళ్ళు.

రామిరెడ్డికి మాత్రం భలే సంతోషంగా వుంది. అత్త బలహీనత ఆధారంగా ఏడు తులాల బంగారం చేజిక్కించుకుని కూనిరాగం తీసుకుంటూ పేకాట కోసం బస్తీ వైపు దారి పట్టాడు. —జి.జానకీబాయి